నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

గురువారం 7 డిసెంబర్ 2023 | THURSDAY, DECEMBER 7, 2023 | HYDERABAD | పేజీలు : 8 PAGES



## • రాజ్యాంగ నిర్మాతకు నివాళి

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం సచివాలయం దగ్గరలోని 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజలు



నూతన ప్రభుత్వం ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముస్తాబవుతున్న ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లను సమీక్షిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్, ఇతర అధికారులు

# కౌన్ బనేగా మినిస్టర్?

## గ్రేటర్‌లో బోణీ కొట్టని కాంగ్రెస్

### మంత్రి వర్గంలో గ్రేటర్ కోటా భర్తీ చేసేదెవరు?

### అధికార పార్టీకి ఈ పరిస్థితి రావడం ఇదే మొదటిసారి

*నేడు కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్నది.* మంత్రిమండలి కూర్పులో ప్రతి జిల్లా నుంచి ప్రాతినిధ్యం ఉండాలని కోరుకుంటారు. మరి గ్రేటర్‌లో బోణీ కొట్టని కాంగ్రెస్.. మంత్రిమండలిలో ఎవరికి అవకాశం ఇస్తుందని అందరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. కౌన్ బనేగా సిటీ మంత్రి ? అనేది ఇప్పుడు కోటి రూపాయల ప్రశ్నగా మారిపోయింది. ఇదిలా ఉంటే అధికార పార్టీకి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అసలు ప్రాతినిధ్యం లేక పోవడమనేది బహుశా ఇదే మొదటిసారి అని రాజకీయ పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు.

**- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ)**



5

# న్యూ ఇయర్ సెలబ్రేషన్స్..

# ప్లాన్ చేస్తున్నారా?

### వేడుకలకు అనుమతి తప్పనిసరి

### దరఖాస్తులకు ఈ నెల 20వరకు గడువు

సిటీబ్యూరో, డిసెంబరు 6 (నమస్తే తెలంగాణ) : నూతన సంవత్సర వేడుకలకు ఈవెంట్స్ నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 20లోపు కమిషనర్ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా సూచించారు. ఈ నెల 31న నిర్వహించే నూతన సంవత్సర వేడుకల నిర్వాహకులు న్యూ ఇయర్ –2024 ఈవెంట్.. 'పర్మిషన్ అప్లికేషన్' పేరుతో ఉన్న దరఖాస్తులను సైబరాబాద్ పోలీసు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అన్ని వివరాలతో పూరించిన దరఖాస్తులను ఈ నెల 20వ తేదీలోగా గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ కార్యాలయం ఇన్‌వార్డ్‌లో సమర్పించాలని తెలిపారు. అనుమతి లేకుండా వేడుకలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.



# లదాఖ్ టు కన్యాకుమారి

## వయా హైదరాబాద్

### 13 మంది రైడర్స్ సాహసోపేతమైన ప్రయాణం

- సైక్లింగ్ రైడర్స్‌లో ఇద్దరు మహిళలు
- సైక్లింగ్ వినియోగంపై ప్రచారమే లక్ష్యం
- మొత్తం 3800 కిలోమీటర్ల దూరం
- ఇప్పటి వరకు 2500 కిలోమీటర్లు పూర్తి
- నేడు నగరానికి చేరుకోనున్న హైదరాబాద్ సైక్లిస్టు బృందం యాత్ర

4





**సైక్లింగ్ వినియోగాన్ని** ప్రోత్సహించడమే లక్ష్యంగా హైదరాబాద్ సైక్లిస్టు బృందం సాహసోపేతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. నవంబర్ 21న లదాఖ్ కార్గిల్ వార్ మెమోరియల్ నుంచి 13 మంది సైక్లిస్టులతో ప్రారంభమైన యాత్ర మొత్తం 3800 కిలోమీటర్లు ప్రయాణించి కన్యాకుమారి చేరుకోనున్నది. ఈ ప్రయాణంలో 2500 కిలోమీటర్లు పూర్తి చేసిన సైక్లిస్టులు గురువారం నగరానికి చేరుకోనున్నారు. కొంపల్లిలోని డెక్లథాన్ వద్ద ఉదయం 6గంటలకు ఈ యాత్రకు ఘన స్వాగతం పలుకనున్నారు.

**- సిటీబ్యూరో, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ)**



# బ్రౌజింగ్‌లో బూచోళ్లు

## పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో సైబర్ వల

- రీల్స్ క్లిక్ చేసి రూ.3.64లక్షలు పోగొట్టుకున్న గృహిణి
- యూట్యూబ్ సబ్‌స్క్రైబ్ పేరుతో పార్ట్ టైమ్ జాబ్ ఆఫర్
- సాఫ్ట్‌వేర్ ప్రాజెక్ట్ మేనేజర్‌కు రూ.9.70 లక్షలు టోకరా

2